క్లుప్తంగా

పాఠశాల పరిసరాలు అపరిశుభ్రం చేయొద్దు

చిగురుమామిడి: ప్రభుత్వ పాఠశాలల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రజలేదనని జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. శనివారం చిగురుమామిడిలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్థులు చదివే పాఠశాలల బలోపేతానికి మౌలిక వసతుల కల్పనకు తగిన నిధులు కేటాయిస్తోందన్నారు. మండలంలో పది ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు కోటి రూపాయలు మంజూరు చేసిందన్నారు. పనులు పూర్తికావచ్చాయని పేర్కొన్నారు. సెలవులు వచ్చాయంటే మందుబాబులు పాఠశాలల పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారని, దేశభవిష్యత్ తరగతి గదుల్లో నిర్మితమవుతుందని, నేటి బాలలు భావితరాలకు పునాదులనే విషయం మరవొద్దన్నారు. ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే పోలీసులు నిఘా పెంచాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గంగాధర: క్రీడలు మానసికోల్లాసం, శారీరక ధారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో డిసెంబర్ 25 నుంచి నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించడానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తుందని, పోటీల్లో గెలుపోటములను సహజంగా తీసుకోవాలని సూచించారు.

విజేతగా బూర్గుపల్లి

టోర్నమెంట్‌లో జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 64 జట్లు పాల్గొన్నాయి. మండలంలోని బూర్గుపల్లి జట్టు ప్రథమ, చిగురుమామిడి మండలం రేకొండ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. ప్రథమ బహుమతిగా ట్రోఫీతో పాటు రూ.40 వేలు, ద్వితీయ బహుమతిగా ట్రోఫీతో పాటు రూ. 20 వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టమల్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

హాకీ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. భూపాలపల్లి, వరంగల్, కరీంనగర్, హుజూరాబాద్ జట్లు పాల్గొన్నాయి. హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించే పోటీలను సీఐ బొల్లం రమేష్, రూరల్ సీఐ జనార్దన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, గుడెల్లుల సమ్మయ్య,చింత శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్,వేముల రవికుమార్, కార్యదర్శి ఉమామహేశ్వర్, భూసారావ్ శంకర్, ఎండీ సాజిత్, టీ.శ్రీనివాస్, బి. తిరుపతి, కుమార్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



మెమొంటో ఇస్తున్న ఎస్సైలు సుధాకర్, తిరుపతి

చిగురుమామిడి: చిగురుమామిడి మండల కేంద్రంలో ఎస్సై దాస సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ప్రెస్, పొలిటీషియన్, పోలీసులు, అధికారులతో కూడిన టీంలు పోటీల్లో పాల్గొన్నాయి. విన్నర్‌గా పోలీసుశాఖ గెలుపొందగా రన్నర్‌గా ప్రెస్ టీం నిలిచింది. రెండు జట్లకు ఎస్సై దాస సుధాకర్, మానకొండూర్ ఎస్సై తిరుపతి మెమొంటోలు అందించారు. అత్యధిక పరుగులు చేసిన నాయబ్ తహసీల్దార్ రవికుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీ సు లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రు లు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

వీణవంక: యాసంగి వరిసాగులో మొగిపురుగు బెడద తీవ్రంగా ఉందని, రైతులు నష్టపోయే అవకాశం ఉందని పరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు పల్లెర్ల కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో మాట్లాడారు. కొందరు రైతులు ఇప్పటికే వేసిన వరిపొలంలో మళ్లీ నాట్లు వేస్తున్నారని దీంతో పెట్టుబడి భారం రైతుల మీద పడుతుందని వాపోయారు. గతంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పరిహారం అందలేదని ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతోందని మండిపడ్డారు.



సైదాపూర్: లష్మన్నపల్లిలో విజేతలకు బహుమతులు అందజేత



శంకరపట్నం: ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులందిస్తున్న వైస్‌ఎంపీపీ రమేశ్



గన్నేరువరం: ఖాసింపేటలో బహుమతుల పంపిణీ

సంక్రాంతి సంబురాలు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో సంక్రాంతి సంబురాల వాతావరణం నెలకొంది. శనివారం ఉదయం భోగి మంటలు వేశారు. చిన్నపిల్లలు ఉన్న ఇళ్లలో భోగి పండ్లు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఇళ్లు శుభ్రం చేసుకొని ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటి ముందు గొబ్బెళ్లను పేట్టారు. పతంగులు, రంగులు, ఇతర సామగ్రి కొనుగోళ్లతో గ్రామాల్లో సందడి నెలకొంది. చిన్నారులు గాలిపటాలు ఎగరవేయడం, ఆడపడుచులు ఇళ్లకు చేరడంతో నోరూరించే పిండి వంటలు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు. ఆదివారం సంక్రాంతిని ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు ఆయా గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్



గన్నేరువరం: మైలారంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



శంకరపట్నం: మెట్‌పల్లి గ్రామంలో విజేతలకు బహుమతులు అందజేత



చొప్పదండి: మల్లన్నపల్లిలో పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు



రామడుగు: లక్ష్మీపూర్ గ్రామంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



జమ్మికుంటలో సంక్రాంతి పండుగను తెలియజేస్తూ ఇంటిముందు వేసిన ముగ్గు

వైభవంగా గోదాదేవి కల్యాణోత్సవం

గంగాధర: మండలంలోని కోట్ల నర్సింహులపల్లి గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో సర్పంచ్ తోట కవితామల్లారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి దేవాలయంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వరంగల్ జిల్లాకు చెందిన గంజాల అంజావతిమహేశ్, యుగందర్‌అపర్ణ, ఆలయ చైర్మన్ వైద భూపతి, మోతె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో శనివారం గోదారంగనాథ స్వామి కల్యాణం ఆలయ అర్చకులు శేషం మురళీధరాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకకు ప్రజలు తరలివచ్చారు. మహిళలు మంగళహారతులు ఇచ్చారు.

వెండితొడుగు బహూకరణ

గుట్టపై శివాలయానికి రూ.2లక్షల13వేల విలువ చేసే వెండి శివలింగాన్ని శనివారం వరంగల్ జిల్లాకు చెందిన ఎర్రబెల్లి విజయలక్ష్మిరాంగోపాల్‌రావు దంపతులు ఆలయ కమిటీకి అందజేశారు. మత్స్యగిరీంద్రస్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మలహాల్‌రావు, ధర్మకర్తలు, ఆలయ పూజారి మురళీధరాచార్యులు ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని వెంకటాద్రినగర్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదారంగానాథ స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా వేద పండితులు ఆలయ అర్చకులు కృష్ణామాచార్యులు, వేణుగోపాలచార్యులు స్వామివారి కల్యాణం భక్తులకు వివరించారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, కిషన్, పురప్రముఖులు , తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట: శ్రీగోదారంగనాథస్వామి కల్యాణానికి హాజరైన భక్తులు



గంగాధర: కల్యాణోత్సవంలో సర్పంచ్ దంపతులు



శంకరపట్నం: వెండితొడుగు బహూకరణ

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

రామడుగు: రామడుగు భవన నిర్మాణ కార్మికులు ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్‌కుమార్‌ను శనివారం కలిసి కార్మికుల భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు లక్ష్మణ్, రాజు, పోచయ్య, శంకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు రాంకిషన్, తిర్మలాపూర్ ఎంపీటీసీ మోడీ రవీందర్ పలువురు పాల్గొన్నారు.

ముదిరాజ్ సొసైటీలు ఏర్పాటు చేయాలి

చొప్పదండి: కరీంనగర్‌కు అనుబంధంగా ఉన్న ముదిరాజ్ సొసైటీ నుంచి చొప్పదండి, ఆర్నకొండ గ్రామాలను సొసైటీలుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంద అంజయ్య ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వినతి పత్రం అందించారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా రెండు చోట్ల ముదిరాజ్ సంఘాలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరారు. దశాబ్దాలుగా కరీంనగర్ సంఘం పరిధిలో స్థానికులను కలపడం ద్వారా ప్రయోజనాలు చేకూరడం లేదని, ప్రత్యేక సంఘాలతో ముదిరాజ్‌ల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అనుబంధ సొసైటీల నుంచి ప్రత్యేక సొసైటీలుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.



ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ రాజశేఖర్

కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. పండుగ రోజు ప్రజాసేవే లక్ష్యంగా పొరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో పర్యటించగా ప్రజలు సంక్రాంతి ముగ్గులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రజలతో మమేకమవుతూ గ్రామాల అభివృద్ధిపై చర్చిస్తూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

సమస్యలు పరిష్కరించాలి

విద్యానగర్(కరీంనగర్): రాష్ట్రంలోని మైనార్టీ ముస్లిం నూర్బాష్, దూదేకుల సమస్యలు పరిష్కరించాలని, బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి నామినేటేడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లో హోంమంత్రి మహమూద్ అలీకి, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌కు మైనారిటీ ముస్లిం నూర్బాష్, దూదేకుల వత్తి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సిద్ధా సాహెబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

సప్తగిరికాలనీ(కరీంనగర్): నూతనంగా ఏర్పాటైన ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఐక్యతతో ముందుకు సాగాలని మేయర్ సునీల్‌రావు అన్నారు. భగత్‌నగర్ పెద్దమ్మ ఆలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ముదిరాజ్ సంఘం పట్టణ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేటర్లు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు, గౌరవ అధ్యక్షుడు లింగయ్య, ఉపాధ్యక్షులు కనకయ్య, నరసయ్య, కోశాధికారి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి నారాయణ, సహాయ కార్యదర్శి మహేందర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఇలాగైతే ఎలా..

ఇల్లందకుంట: మండల కేంద్రానికి నలువైపులా పొలిమేరల్లో రహదారి పక్కన ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డుల్లో మండల కేంద్రం పేరు ఇల్లందకుంటకు బదులుగా ఇ'ల్లి'ందకుంట అని ఉంది. మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా పేరొందిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి ప్రతిరోజు దూరప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. సూచిక బోర్డును చూసి అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి బోర్డులోని పేరును సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

జాతరకు తరలివచ్చిన జనం



దప్పు చప్పుళ్ల మధ్య ఎడ్ల బండ్ల ఊరేగింపు

గన్నేరువరం: మండలంలోని హన్మజిపల్లె గ్రామం పెళ్లిగుట్టపై ప్రాచీన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ జాతర శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గుట్ట చుట్టూ వాహనాలు తిప్పి పూజలు చేశారు. ఏటా సంక్రాంతి పండుగ సమయంలో జాతరను గ్రామస్తులు ఘనంగా జరుపుకుంటారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, సర్పంచ్ లింగాల రజిత, నాయకులు లింగాల మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.



గుట్టపై భక్తుల సందడి

కొత్తకొండకు బండెనక బండి

శంకరపట్నం: కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షణకు మండలంలోని కరీంపేటకు చెందిన ఎడ్ల బండ్లు డప్పుచప్పుళ్ల మధ్య శనివారం బయలు దేరాయి. భక్తులు మంగళహారతులతో మొక్కులు చెల్లించుకున్నారు.

వెదిరలో ఎమ్మెస్సార్ జయంతి

రామడుగు: ఎమ్మెస్సార్ స్వగ్రామం మండలంలోని వెదిర గ్రామ బస్టాండ్ వద్ద శనివారం దివంగత ఎమ్మెస్సార్ (మేనేని సత్యనారాయణరావు) జయంతి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేనేని రోహిత్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతం స్వీట్లు పంపిణీ చేశారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి అంజనేయులుగౌడ్, నాయకులు గోనేపల్లి బాలగౌడ్, కాడె శంకర్, బాపురాజు, రాల్లబండి వెంకట్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు